

కుటుంబ సభ్యులతో కలిసి పతంగులను ఎగురవేస్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



జీవీఆర్ కరాటే అకాడమిలో విద్యార్థులకు పతంగులను పంపిణీ చేసిన అకాడమి డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, అమృతరెడ్డి, సంతోషిణి, యోగిని, వెంకట్‌రెడ్డి, తదితరులు



అంబర్‌పేటలోని అనాథాశ్రమంలో పతంగులను పంపిణీ చేస్తున్న శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, తదితరులు

# ఘనంగా భోగి సంబరాలు



గాలిపటాలను ప్రదర్శిస్తున్న యువకులు, చిన్నారులు

● పలుచోట్ల పతంగుల ప్రదర్శన

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో భోగి సంబరాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి రేగు పండ్లు పోశారు. యువత, చిన్నారులు పతంగులను ఎగురవేస్తూ సందడిగా గడిపారు.

\- ముషీరాబాద్/కవాడిగూడ/అంబర్‌పేట/గోల్నాక/రాంనగర్/బర్కత్‌పుర/చిక్కడపల్లి/నల్లకుంట, ఆంధ్రజ్యోతి



ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కైట్ ఫెస్టివల్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ యాదవ్, యోగా సభ్యులు



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గౌతమ్‌రావు



అంబర్‌పేట వెంకట్రామ్‌రెడ్డినగర్ కాలనీలోని ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి



భోలక్‌పూర్‌లో యువకులతో కలిసి పతంగులను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, తదితరులు

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

అంబర్‌పేట, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనే ఉందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతమ్‌రావు అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంబర్‌పేట పటేల్‌నగర్‌లో ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అమృత, బీజేపీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి, ఓబీసీ మోర్చా అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ వెంకటస్వామిగౌడ్, మహిళా మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి వివేక్‌నగర్ ఎంఎస్ రామారావు వీధిలో భోగి మంటల వద్ద ఎంఎస్ రామారావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా.శ్రీనివాస్‌స్వామి, అఖిలేష్, చంద్రశేఖర్, తదితరులు



ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆ పార్టీ అంబర్‌పేట నాయకులు కేపీ మురళీకృష్ణ, కుతాడి రవికుమార్, కె.అశోక్‌కుమార్, ఆర్.నర్సింగ్‌రావు, తదితరులు



జిల్లా మేదరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కిషన్‌రెడ్డి

## మేదరుల సమస్యల పరిష్కారానికి కృషి

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గోల్నాక, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): మేదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబద్ జిల్లా మేదరి సంఘం 2024 క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. మేదరి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, డీఎన్‌టీ కులాల్లో మేదరి కులాన్ని తీసేయాలని సంఘం ప్రతినిధులు కిషన్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు పుట్ట యాదగిరి, జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కోశాధికారి మహేష్, ప్రతినిధులు తుమ్మల శ్రీనివాస్, శ్రీశైలం, ప్యారసాని సరిత, వాసం శ్రీనివాస్, శీలం ఎల్లేష్, బాలు, మహేంద్ర పాల్గొన్నారు.

## టీడీపీ అంబర్‌పేట ఇన్‌చార్జిని నియమించాలి



అరవింద్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన కిరణ్‌కుమార్, భానుప్రకాష్

నల్లకుంట, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జిని నియమించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ అన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో టీడీపీ బాగ్అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు భానుప్రకాష్, కిరణ్‌కుమార్ ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. టీడీపీ బలోపేతానికి కృషి చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అరవింద్‌కుమార్‌గౌడ్ చెప్పారని పేర్కొన్నారు.

## 'నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి'

రాంనగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌యాదవ్ ఆరోపించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేటెడ్, ఎమ్మెల్సీ పదవుల్లో బీసీలకు 50 శాతం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 20 నుంచి వయోధికులకు క్రీడా పోటీలు

సనత్‌నగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఆసరా సర్కిల్ 17 కమిటీ ఆధ్వర్యంలో మోడల్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఈ నెల 20,21 తేదీల్లో వయోధికులకు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు జె శేషతల్పశాయి తెలిపారు. 60 ఏళ్ల పైబడిన వారికి క్యారమ్స్, జీకే, చదరంగం, టగ్ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, బ్రిస్క్ వాక్, తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న వారు 9493974300 నెంబర్‌పై సంప్రదించాలని కోరారు.

## గుంతకల్ రైల్లో ఆభరణాలు చోరీ

బర్కత్‌పుర, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): గుంతకల్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్‌జిల్లా కుల్కచర్ల గ్రామానికి చెందిన కృష్ణయ్య భార్య గొల్ల విజయలక్ష్మి(28) మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో బోధన్-గుంతకల్ రైలు ఎక్కి మహబూబ్‌నగర్‌కు బయలుదేరింది. మార్గమధ్యన కాచిగూడ రైల్వేస్టేషన్‌లో బ్యాగ్‌ను చూసుకునే సరికి అందులోని రెండున్నర తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఆదివారం విజయలక్ష్మి కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



పోగొట్టుకున్న సూట్‌కేసును ప్రయాణికుడికి అప్పగిస్తున్న జీఆర్‌పీ పోలీసులు

## రైల్వేస్టేషన్‌లో వస్తువులు జాగ్రత్త : ఎస్‌ఐ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు తమ వస్తువులపై నిర్లక్ష్యం చేయకూడదని సికింద్రాబాద్ రైల్వే ఎస్‌ఐ రమేష్ సూచించారు. నాగోల్‌కు చెందిన స్వామి ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చేందుకు ఇస్పాక్ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. ఈ క్రమంలో స్వామి తన సూట్‌కేస్‌ను రైలులో మరిచిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. ఈలోగా రైలులో పెట్రోలింగ్ చేస్తున్న జీఆర్‌పీ కానిస్టేబుళ్లు హరిలాల్, శ్రీనివాస్‌తో పాటు మరికొందరికి రైలులో ఒక సూట్‌కేస్ కనిపించింది. దీన్ని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈలోగా బాధితుడు ఫిర్యాదు చేసేందుకు జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌కు రాగానే సూట్‌కేస్‌ను సదరు ప్రయాణికుడికి అప్పగించామని అన్నారు. సూట్‌కేస్‌లో బంగారు సిల్వర్ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు తమ లగేజీని భద్రంగా చూసుకోవాలని కోరారు.



సత్యనారాయణస్వామి ఆలయంలో శుభ్రం చేస్తున్న డా.లక్ష్మణ్, పావనివినయ్‌కుమార్

## కారణజన్ముడు మోదీ : డా. లక్ష్మణ్

చిక్కడపల్లి, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి కారణజన్ముడని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ అన్నారు. లోకకల్యాణార్థం ఉపవాస దీక్ష చేపట్టి అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో భాగస్వామ్యులు కావడం విశేషమని ఆయన పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామమందిరం ప్రారంభోత్సవం వేడుకల్లో భాగంగా బీజేపీ జాతీయ కార్యవర్గం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని సత్యనారాయణస్వామి ఆలయంలో డా. లక్ష్మణ్ గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్‌తో కలిసి స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఆలయాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో బీజేపీ నగర నేత వినయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్లంపేట రమేష్‌రామ్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, చిన్న, ఆకుల సురేందర్, స్వామిరెడ్డి, మహమూద్, సురేష్, నర్సింహ, ఆనంద్‌రావు, సంతోష్, తేజ, మంగమ్మ, సంయుక్తరాణి, కవిత, స్వరూప, జయ పాల్గొన్నారు.



రవిచారికి వినతిపత్రం ఇస్తున్న ఎల్ఐజీ క్వార్టర్స్‌వాసులు

## ఎల్ఐజీ క్వార్టర్స్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

\- కార్పొరేటర్ కె.రవిచారి

రాంనగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని ఎల్ఐజీ క్వార్టర్స్‌లో కార్పొరేటర్ కె.రవిచారి ఆదివారం పాదయాత్ర చేశారు. స్థానిక ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో డ్రైనేజీ లీకేజీ, వీధి దీపాలు, పాడైన బోర్‌వెల్ వంటి ఇతరత్ర సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## బాధితురాలికి అండగా శరత్‌చంద్ర



బాధితురాలికి కృత్రిమ కాలు అందజేస్తున్న శరత్‌చంద్రచౌదరి, తదితరులు

ఏఎస్‌రావునగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డ భగత్‌నగర్‌కు చెందిన లక్ష్మీసరోజినీ నాయుడు అనే నిరుపేద మహిళకు అనారోగ్యం కారణంగా వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా ఒక కాలును తొలగించారు. నడవలేని స్థితిలో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోలేక బాధపడుతున్న ఆమె దీనస్థితి గురించి తెలుసుకున్న ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పేదర్ల చరత్‌చంద్రచౌదరి చలించి పోయాడు. ఆదివారం బాధితురాలికి రూ.50వేల విలువైన కృత్రిమ కాలును ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శరత్‌చంద్రచౌదరి మాట్లాడుతూ నిరుపేదలకు ఆపత్కాలంలో తాను ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాకాల రాజన్న లక్ష్మీనారాయణ, ఆనంద్, సింగం రాజు, యాకయ్య, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు



మల్లన్నస్వామికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేష్ ముదిరాజ్

## ఘనంగా భ్రమరాంబ మల్లికార్జునస్వామి జాతర

ముషీరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ బాకారంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి(మల్లన్న) జాతర మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగతెప్ప ఊరేగింపు, గొలుసులు తెంపుట తదితర పూజలను నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేష్‌ముదిరాజ్, పూస గోరక్‌నాథ్, జెల్ల భిక్షపతి, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్.విశ్వం, కృష్ణ, భాస్కర్‌గౌడ్, నందగిరి నర్సింహ, రామానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గోదాదేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్, తదితరులు



వేంకటేశ్వరాలయంలో గోదాదేవి ఊరేగింపు

## గోదా రంగనాయకుల కల్యాణం

ముషీరాబాద్/చిక్కడపల్లి/రాంనగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా పద్మశాలికాలనీలోని సంజీవ హనుమాన్ ఆలయంలో ఆదివారం గోదాదేవి, రంగనాయకస్వాముల కల్యాణం వైభవంగా జరిగింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్ గౌడ్, ఈవో రామాంజనేయులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాంనగర్ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఆలయ చైర్మన్ డి.రవియాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, నగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు.

## 17న రోహిత్ వేముల చక్రవర్తి 8వ వర్ధంతి సభలు




సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణస్వరూప్

కవాడిగూడ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): దళిత బహుజన విద్యార్థి మేధావి రోహిత్ వేముల చక్రవర్తి 8వ వర్ధంతి సభలు ఈ నెల 17న దేశవ్యాప్తంగా నిర్వహించాలని దళిత బహుజన పార్టీ(డీబీపీ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కేంద్రంగా ప్రజాస్వామ్యం, సెక్యులర్, రిపబ్లిక్ సోషలిస్ట్ భావజాలం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బీజేపీ, ఏబీవీపీ కాషాయం మాఫియా దోపిడీ రాజకీయాలపై తిరుగుబాటు చేసిన గొప్ప మేధావి రోహిత్ వేముల త్యాగాలను ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నేతలు పాల్గొన్నారు.



## నల్సార్ లా కాలేజీలో సీటు

గోల్నాక, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2024 పీజీ)లో జాతీయ స్థాయి 66వ ర్యాంకు సాధించి నల్సార్ లా కాలేజీలో ఎస్.విజయ్‌అమృత్ సీటు సాధించారు. ఈయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యాపకులు, హైకోర్టు ఆఫ్ తెలంగాణ న్యాయవాదులు ఆదివారం అభినందనలు తెలిపారు.